విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
మంగళవారం 25 నవంబర్ 2025

# సత్యసాయిబాబా ఆశీస్సులతో పుట్టపర్తి లో ఘనంగా 100వ జయంతి వేడుకలు

పుట్టపర్తి, నవంబర్ 24 (అనంత ప్రభ)

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో శత జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించి దిగ్విజయంగా పూర్తి చేశామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పేర్కొన్నారు. సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు దిగ్విజయం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి మరియు సత్యసాయి ట్రస్ట్ సభ్యులకు మీడియా ప్రతినిధులకు సత్యసాయి కోట్లాదిమంది భక్తులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అనంతపురం పి వీ కేకే కళాశాల ప్రాంగణంలోని ప్రత్యేక కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పుట్టపర్తి నియోజకవర్గం తొలి మహిళా ఎమ్మెల్యేగా సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు నిర్వహించుకోవడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బాబా ఆశీస్సుల వల్లనే పెద్ద జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకొని ఎంతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామని అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు , సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ తో పాటు ట్రస్ట్ సభ్యులు ,రాష్ట్ర యంత్రాంగానికి ,జిల్లా యంత్రాంగానికి ,సత్యసాయి భక్తులకు,మీడియా ప్రతినిధులకు ,ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ శతజయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్ర అభివృద్ధిలో సత్యసాయి సాయి భక్తులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.ప్రపంచ

కోట్లాదిమంది భక్తుల ఆరాధ్య దైవమైన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమై నిన్నటిదినంతో ఎంతో దిగ్విజయంగా పూర్తయ్యాయి. పుట్టపర్తిలో జరిగిన ఈ శత జయంతి ఈ వేడుకలకు విచ్చేసిన దేశ విదేశాలకు చెందిన వీఐపీలు ప్రముఖులు , సత్య సాయి భక్తులకు సత్యసాయి సేవాదళ్ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పుట్టపర్తికి విచ్చేసిన మన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ,ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,ప్రధాని నరేంద్ర మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ గవాయ్ , ఎన్.వి రమణ, సుబ్రమణియం, త్రిపుర ఒడిస్సా ఉత్తరప్రదేశ్ మేఘాలయ గవర్నర్లు,కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ , పీయూష్ గోయల్ ,రామ్మోహన్



నాయుడు, కిషన్ రెడ్డి, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ,లోకనాథ్ మురుగన్ , తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ,మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడ్న వీస్ ,మాజీ సీఎం అశోక్ చౌహాన్ ,రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల ఘనంగా నిర్వహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు పుట్టపర్తికి విచ్చేసిన రాష్ట్ర మంత్రుల కమిటీ పయ్యావుల కేశవ్ అనగాని సత్యప్రసాద్ సత్య కుమార్ సవితమ్మ కందుల దుర్గేష్ ఆనం రామనారాయణ రెడ్డి తోపాటు బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అలాగే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర యంత్రాంగం తో పాటు జిల్లా యంత్రాంగం కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో రెవెన్యూ ,పోలీస్ ,మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ ,విద్యుత్ ,ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్, వ్యవసాయ శాఖ , ఇరిగేషన్ ,పర్యాటక శాఖ ,సమాచార శాఖ , ఆర్టీసీ ,ట్రాన్స్ పోర్టు,పోస్టల్ ,రైల్వే తో పాటు ఇతర శాఖల అధికారులు, సత్యసాయి ట్రస్ట్ సహకారంతో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, నిమిస్ పాండే , చక్రపాణి ,సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఈ వేడుకల్లో భాగస్వాములైన సత్యసాయి సేవాదళ్ సభ్యులకు ,ప్రత్యేకంగా మీడియా ప్రతినిధులకు శతజయంతోత్సవాలు అత్యంత దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన సత్యసాయి భక్తులకు ,పుట్టపర్తి ప్రజలకు ప్రతి ఒక్కరికి



పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది ఆరాధ్య దైవమైన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఎంత ఘనంగా ప్రారంభమై ఎంతో దిగ్విజయంగా ముగిశాయని తెలిపారు. ఈ శత జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించేలా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే స్పందించి సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడానికి ఉత్తర్వులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సత్యసాయి ఆశీస్సులతో పుట్టపర్తిలో శతజయంతి ఉత్సవాలకు దేశ విదేశాల నుంచి వివిఐపీలు వీఐపీలు ప్రముఖులు ఇక్కడికి విచ్చేసి శతజయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. ఇక్కడికి విచ్చేసిన సత్యసాయి భక్తులకు ప్రముఖులకు మీడియా ప్రతినిధులకు రాష్ట్ర యంత్రాంగానికి జిల్లా యంత్రాంగానికి , డీఐజీ సీమోషి ,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో అన్ని శాఖలు భాగస్వాములై అహర్నిశలు కృషిచేసిన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ తో పాటు మిగతా సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## రాప్తాడులో అరటి రైతులకు గిట్టుబాటు తహాశీల్దారు కు సిపిఐ వినతి

రాప్తాడు, నవంబర్ 24 (అనంత ప్రభ)

రాప్తాడు మండల కేంద్రంలో అరటి రైతులకు గిట్టు భాటు ధర కల్పించాలంటూ సోమవారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ విజయకుమారి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గం రైతు సంఘము అధ్యక్షులు మాట్లాడు టన్ను 25 వేలుతో ఉద్యాన శాఖ కోనుగోలు చేయాలిని

అనంతపురం జిల్లా రైతులు కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లు పాల రామకృష్ణ ఎం.చలపతి జిల్లావ్యాప్తంగా 3.14 లక్షలఎకరాలలో ఉద్యానపంటలు సాగుచేశారు,వాటిలోఅరటి ఎక్కువఎకరాలలో లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి అరటి సాగుచేయడముజరిగినది.మరియుఅరటి,బోప్పాయి,చినీ,దానిమ్మ,నిమ్మ,రేగు,జామ,సపోటా,కరివేపాకు,బంతిపూలు,అనేకమైన పంటలు ఉద్యాన రైతులు సాగుచేసి గిట్టుభాటు ధర లేక అష్టకష్టాలు పడుచున్నారు, అరటిరైతులు లక్షలాదిరూపాయలు పెట్టుబడి సంవత్సరము పాటు సాగుచేస్తే దళారులు,వ్యాపారస్థులు కుమ్మకై అరటి టన్ను 25వేలు నుండి 2వేలుకు పడిపోయింది. దీంతో లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి తీరా పంట వచ్చే సమయానికి ఇలా ధర అమాంతం తగ్గిపోవడంతో రైతులు అధికంగా

నష్టపోవాల్సి వస్తోంది పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితి ఏర్పడింది అందుకోసం ప్రభుత్వమే టన్ను 22 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లుపాల రామకృష్ణ రైతు సంఘం నియోజవర్గం అధ్యక్షులు చలపతి ఒక ప్రకటనలు పేర్కొన్నారు, ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ ప్రకటించమని చెప్తూనే రైతులకు మాత్రం హార్టికల్చర్ పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో పూర్తిగా అన్యాయం చేస్తా ఉందని పేరుకు మాత్రమే ఇలాంటి ప్రకటనలు చేస్తా ఉన్నారు తప్ప కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తర్వాత అన్ని రకాల ఉద్యానవన పంటల పూర్తిగా ధరలు లేక రైతాంగాన్ని తీవ్రంగా నష్ట పరచడం జరిగిందన్నారు. అదేవిధంగా అరటికీ మరో సమస్య సిగటోమాగారమచ్చ,మాగుడురకరల వ్యాధులతో అరటి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారుఅందుకోసమేఅరటి 22వేలు టన్నుతో ఉద్యానశాఖ అదికారులు కోనుగోలు చేసి అధుకోవాలి,ప్రతి రైతుసేవా కేంద్రములో కోల్డ్ స్టోరేజీలు ఎర్పాటు చేయాలి,

ప్రతి ఉద్యాన రైతుకు తోంభై శాతముతో నాణ్యమైన విత్తనాలు, మల్చింగ్ పేపర్ , ప్రభుత్వ నర్సరీలు ద్వారా,

మంచినారులు,అందించి అనంతపురము జిల్లాను హర్టీకల్చరల్ హబ్ గా చేసి అన్ని విధాలుగా ఉద్యాన రైతులను అధుకోవాలని ప్రభుత్వాన్ని అంధ్రప్రధేశ్ రైతు సంఘము కౌలు రైతు సంఘం ద్వారాడిమాండ్ చేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో రైతులు ప్రసాద్, నారాయణస్వామి, హరీష్, ఎల్లప్ప, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు

## పత్తిక్వింటా 12వేలుధరతోప్రభుత్వమే కోనుగోలుచేయాలని
## సచివాలయ అదికారిగారికీ రైతుసంఘము అద్వర్యములో వినతిపత్రము

శింగనమల, నవంబర్ 24 (అనంత ప్రభ)

శింగనమలనీయోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా వేలాదిఎకరాలలో పత్తిపంటను రైతులు,కౌలు సాగుచేయడము జరుగుతున్నది

కానిపాలక పక్షాలనుండి సరైన ప్రోత్సాహకము లేకజిల్లాలో వేరుశనగతర్వాతప్రత్తి రెండవఅతిపెద్దసాగుకానిగిట్టుబాటులేక ప్రతి సంవత్సరం పత్తి సాగు జిల్లావ్యాప్తంగా తగ్గిపోతున్నది ఎందుకనగా ఎందుకనగా పత్తి ఎకరాకి 35వేల నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి గ్పడితే కేవలం మూడు క్వింటాలు నాలుగు కింటాలు దిగుబడి రావడం వల్ల పెట్టిన పెట్టుబడును రాక మరోపక్క గులాబీ రంగు పురుగు చీడపీడలతో ,ప్రకృతివైపరిత్యాలవలనపత్తి రైతుల నష్టపోవడముజరుగుతున్నది

వ్యవసాయసాగుఖర్చులుఅధిక దిక్కుతోచకరైతులు,కౌలు అప్పుల పాలై ఆత్మహత్యల చేసుకుంటున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 12వేల రూపాయలతో కొనుగోలు చేయాలి ఆరుగాలము శ్రమించి రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకు ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలకు కనీసము 30శాతముబోనస్ తో ప్రభుత్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలని,పంటమద్దతు ధరలకోసము స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలుచేయాలి,వ్యవసాయసాగుఖర్చులుఅధికమై రైతులుకౌలురైతులు నిత్యము ఆత్మహత్యలువైపు మళ్ళుతున్నారు అందుకోసము తక్షణమే రైతులుతీసుకున్నఅన్నిఋణాలను ఒకేసారి మాఫీచేసి తిరిగి క్రోత్తఋణాలు ఇచ్చిరైతులను అధుకోవాలని అంధ్రప్రదేశ్




రైతుసంఘము తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమములో తదితురులు సీపీఐసీనీయర్ నాయకులు వెంకటరెడ్డి,చికెన్ బాషా,మునిస్వామి,లలితమ్మ,రూప్లానాయక్ జయరాంనాయక్,ముని,

అదెన్న శివమ్మ,లక్ష్మి, రాదమ్మ,తదితరులు పాల్గోన్నారు

## జిల్లా జైలును తనిఖీ చేసిన జిల్లా జడ్జి ఎన్.రాజశేఖర్

అనంత, నవంబర్ 24 (అనంత ప్రభ)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు, అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ భీమారావు ఆదేశాల మేరకు 24-11-2025 తేదీ సోమవారం రోజున అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ జిల్లా జైలును తనిఖీ చేశారు. అనంతరం జిల్లా జైలు యందు బ్యారెకులు, టాయిలెట్లు ,వంటగది ,స్టోర్ రూమ్, రికార్డులను అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎన్ రాజశేఖర్ జైలు నందు సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో ఖైదీలకు ఉచిత



న్యాయ సహాయం, ఉచిత న్యాయవాది ఏర్పాటు చేయటం వంటి అంశాలను అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎన్. రాజశేఖర్ వివరించడం జరిగింది. జిల్లా జైల్ సూపర్డెంట్ తో మాట్లాడి జైలు ఆవరణము యందు కంపోస్ట్ యార్డులు,ఏర్పాటు చేయవలెనని తెలియజేశారు.

## రాక్షసాధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
## జై భీమ్ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూర్ నాగరాజు

రాయదుర్గం, నవంబర్ 24 (అనంత ప్రభ)

రాయదుర్గం నియోజకవర్గంలోప్రతి గ్రామంలో ఏమి జరుగుతుందోతెలియని ప్రజలకు అంతు పట్టడం లేదు, ప్రజలను కాపాడవలసిన రక్షబాటులే రాక్షసులై ప్రజల ప్రాణాలను తీస్తూ ఉంటే ఇక అడిగేది ఎవరు. సామాన్య ప్రజలకు రక్షణకరువు అయితే పోలీస్ చట్టం ఎక్కడ ఉంది.

రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకుడికి సంబంధించి,కర్ణాటకలో జరిగినటువంటి ఆర్థిక లావాదేవీలకు సంబంధించి రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకుడి అండదండలతో కర్ణాటక ప్రాంత వాసులైన మనుషులను రాయదుర్గం పోలీస్ స్టేషన్ కు పిలిపించుకొని తిట్టి కొట్టి మానసికంగా శారీరకంగా వేధించి నరకం చూపించగా తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చేసి బళ్లారి ఆసుపత్రిలో చేరిన విషయం మొత్తం మీడియా కోడై కూసింది కానీ ఆ ఘటనపై ఇంతవరకు సదరు అధికారుల పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

పోలీసుల వేధింపులకు తాళ లేక ఆత్మహత్య ప్రయత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటువంటి వ్యక్తి నిన్నటి రోజున చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది అయినప్పటికీ కూడా ఒక నిండు ప్రాణాన్ని పొట్టన పెట్టుకున్నటువంటి రాక్షస అధికారులపై ఇంతవరకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదంటే దీనిని బట్టి ఈ ఘటనకు సంబంధించిన వారి పైన అధికారులు కూడా



తెలిసే జరిగిందా తెలియకజరిగిందా లేదా వారి ఆశీర్వాదంతోనే జరిగిందా అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. నిజాయితీపరులైన ఉన్నతాధికారుల పైన కూడా ప్రజలు అనుమానించే పరిస్థితులు దాపురించాయి.

ఇప్పటికైనా రాక్షసాధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మీడియా ముఖంగా నేను జిల్లా కలెక్టర్ గారిని మరియు జిల్లా ఎస్పీ గారిని కోరుతున్నాను లేనిపక్షంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో కేసు దాఖలు చేసి బాధితుల కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని తెలియజేస్తున్నాను.రాయదుర్గం నియోజకవర్గం ఇలాంటి మునుముందు జరగ కుండా చూడవలసిన బాధ్యత పోలీస్ వారిపైన వుంది కాబట్టి పోలీస్ వారికీ ప్రజలకు అనుసంధానం ఉండాలి అని రాష్ట్ర బి. ఎస్. పి. అధ్యక్షులు మరియు రాయలసీమకార్యదర్శి చిందనూరు నాగరాజు పోలీస్ వారికీ పత్రిక ముంకంగా తెలపడం జరిగింది

## రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించిన డిపిఎం లక్ష్మీ నాయక్



రాప్తాడు, నవంబర్ 24 (అనంత ప్రభ)

రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం గ్రామంలో సోమవారం రోజున సి టీ %ు% ఐఓ డిపిఎం లక్ష్మనాయక్ రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి పావని విహెచ్ఎ వెట్రనరి డాక్టర్ దివ్య తో కలిసి రైతన్న మీకోసం కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం గురించి,పంచ సూత్రాలు గురించి వివరించి ప్రీమాన్. డ్రై సోయింగ్. గురించి. మరియు. మొక్కజొన్న ఫిల్డ్ గురించి రైతులు కి సలహా లు సూచనలు ఇవ్వడం మరియు చిన్న సంజీవ్ రాయుడు కు కిచెన్ గార్డెన్ లో సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

కుళ్లాయి. చిన్న సంజీవ్ రాయుడు. రోబాప్ప. శెంకరయ్య మండల వ్యవసాయాధికారి క్రిష్ణ చైతన్య డిపి ఏం యు ఆఫీస్ నుండి. పీఎం మరియు డాక్టర్. నవీన్. ఎఫ్ఎమ్టి . వై. దేవి రాప్తాడు మండలం ఐ సి ఆర్ పి ఎస్ ఎన్ ఎఫ్ ఐ లు హాజరు కావడం జరిగింది.

## ప్రేమమూర్తి.. నిత్యస్ఫూర్తి



పుట్టపర్తి, నవంబర్ 24 (అనంత ప్రభ)

దేహం నిండుగా సాయి తత్వాన్ని నింపుకుని ఇలవేల్పు సత్యసాయికి అశేష భక్తకోటి 'సాయిరాం' అంటూ శతసహస్ర వందనాలు తెలపగా.. వేడుకలకు హాజరైన అతిరథ మహారథులు సాయిభక్తుల సంకల్పాన్ని చూసి అచ్చెరువొందగా.. పుట్టపర్తి వేదికగా హిల్‌వ్యూ స్టేడియంలో జరిగిన సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలు ఓ విశ్వవేడుకను తలపించాయి. ఇసుకవేస్తే రాలనంతగా స్టేడియం నిండిపోయింది. ఆదివారం ఉదయం నుంచే భక్తులు హిల్‌వ్యూస్టేడియానికి క్యూ కట్టారు. ఉదయం 9 గంటలకు సత్యసాయి స్వర్ణ రథోత్సవంతో శత వర్ష జయంతి వేడుకలు ప్రారంభించారు. ప్రశాంతి నిలయం నుంచి స్వ-ర్ణరథంపై సత్యసాయే భౌతికంగా ఆశీనులయ్యారా అనిపించేలా ఏర్పాటు చేసిన చిత్రపటాన్ని కొలువుదీర్చి ఊరేగించారు. హిల్‌వ్యూ స్టేడియం వేదిక వరకు స్వర్ణ రథోత్సవం సాగింది. దేశంలోని అన్ని రాష్ట్రాల సత్యసాయి సేవా సంస్థల సభ్యులు, సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్‌కు చెందిన ఆయా దేశాల సభ్యులు సత్యసాయి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతూ బాబా బోధనలను, మానవతా విలువలను, వారివారి ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శనతో ముందు నడవగా.. వెనుక వేదపండితుల వేదఘోష.. ఆ వెనుక సత్యసాయి స్వర్ణ రథం కదిలింది. సత్యసాయి స్వర్ణ రథం మైదానంలోకి అడుగిడగానే భక్తులందరూ ఆధ్యాత్మిక పరవశంతో 'ఓం సాయిరాం, జై సాయిరాం' అంటూ నినదించారు. ప్రముఖ గాయకుడు మనో 'కదిలింది.. కదిలింది..సాయి రథం.. స్వర్ణ రథం' అంటూ పాడిన గీతానికి భక్తులు పరవశిస్తూ స్వర్ణ రథం వెంట నడిచారు. ప్రముఖ స్వరకారుడు శివమణి లయబద్ధంగా సృష్టించిన స్వరాల నడుమ రథోత్సవం ఓ దివ్య వేడుకను తలపించింది

## బాధితులకు సత్వరమే న్యాయం జరగాలి.. అధికారులకు ఆదేశించిన జిల్లా ఎస్పీ గారు..



పుట్టపర్తి, నవంబర్ 24 (అనంత ప్రభ)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు ఆదేశించారు.

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమం జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 50, అర్జీలను స్వీకరించారు. ఎస్పీ అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, మోసాలు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, ఆర్థిక లావాదేవీలు , ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. వారి సమస్యలను విని సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. బాధితుల యొక్క సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సందర్భంగా 50 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , ఎస్బి సి ఐ వెంకటేశ్వర్లు , ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ ఇస్మాయిల్ డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల కబ్జా, పట్టించుకోని రెవెన్యూ అధికారులు...?

- ఇప్పేరు ప్రభుత్వ భూ సమస్యల పై మండల సర్వేయరు నిర్లక్ష్యం
- మండల పిజిఆర్ఎస్ లో సమస్య అడిగిన సర్పంచ్ పై తిరుగుబాటు



కూడేరు, నవంబర్ 24 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు పంచాయతీలో పొలాలకు వెళ్లే రస్తా , స్మశాన వాటికలు కొందరు ఆక్రమణ చేశారని ఈ విషయంపై ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు గతంలో పలుమార్లు రెవెన్యూ అధికారులకు అర్జీలు ఇచ్చిన రెవెన్యూ అధికారులకు కనీస పరివేక్షణ లేకుండా పోయిందని మండల సర్వేరు వీఆర్వోలు అసలు పట్టించుకోవడంలేదని సర్పంచ్ వాపోయారు. ప్రభుత్వ స్థలాల కబ్జాపై మండల పిజిఆర్ ఎస్ లో సోమవారం రోజున సర్పంచ్ ఓబులేసు డిప్యూటీ తహసిల్దార్ దృష్టికి వెళ్లడంతో పంచాయతీ కాస్త రచ్చ రచ్చగా మారింది. ప్రభుత్వ స్థలాలపై కబ్జాపై నిగ్గు తీర్చాలని డిప్యూటీ తాసిల్దార్ ను అడగగా దాంతో పిజిఆర్ఎస్ లో మా పైనే ఫిర్యాదు చేస్తావా అంటూ మండల సర్వేయర్ సర్పంచ్ పైనే ఎదురు ప్రశ్నల తో గట్టిగా వాదించడంతో సర్పంచ్ చేసేదేమీ లేక మిన్న కుండిపోయారు. ప్రభుత్వ స్థలాల కబ్జాపై పలమార్లు మండల సర్వేయర్ కు భూమి కొలిచి నిగ్గు చేర్చాలంటూ ఎన్నోసార్లు విన్నవించుకున్న మండల సర్వేరు పట్టించుకోకవడం లేదని సర్పంచ్ వాపోయా-రు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదిని అయినా ప్రభుత్వ ఆస్తులు కాపాడడానికి మరియు సమస్యల పరిష్కరించడానికి కూడా మండల సర్వేయర్ కు చేతులు తడపాల అంటూ... సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కుష్టు వ్యాధి సోకిన ప్రతి వ్యక్తి ని సర్వేలో గుర్తించాలి డా .జయలక్ష్మి.డి యల్ ఏ టి ఓ



అనంతపురం, నవంబర్ 24 (అనంత ప్రభ)

జిల్లా వ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది చేత జరుగుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ కామ్పెయిన్ ప్రోగ్రామ్ ను జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా.జయలక్ష్మి కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి వైద్య సిబ్బందికి సమావేశం లో పలు సూచనలు చేశారు.అలాగే పి ఎచ్ సి పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే నిర్వహించే వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు ముఖ్యంగా గ్రామాల్లో సర్వే సందర్భంలో ప్రజలు కు అవగాహన కల్పించాలని ఆదేశించారు.కుష్టు వ్యాధి అతి సాధారణ వ్యాధి అని , 6 నెలలు లేదా ఒక సంవత్సరము పాటు మల్టీ డ్రగ్ థెరఫీ మందులు వాడితే ఏ దశ లో అయినా పూర్తి గా నయం అవుతుంది అని తెలపాలని అలాగే ఈ సర్వే లో ఇంట్లో ఉండే ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేయాలని ,స్పర్శ లేని మచ్చలు లేదా అనుమానపు లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపాలని అక్కడ కుష్టు కేసు గా నిర్ధారణ అయిన తరువాత ఎం డి టి చికిత్స అందించాలని అలాగే ఆ కుటుంబం లో ని వ్యక్తులకు సింగిల్ డోస్ రిఫార్మ్పిన్ చికిత్సలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ , పి యం ఓ నాగన్న పి ఎచ్ సి సిబ్బంది , ఏ యన్ యం లు ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



పుట్టపర్తి, నవంబర్ 24 (అనంత ప్రభ)

పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసితోపాటు డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, ఎస్ డి సి రామసుబ్బయ్య హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ....ప్రజా సమస్యలను సంతృప్త స్థాయిలో సత్వరం పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

(1) గోరంట్ల మండలం తాటిమాగులపల్లి వానవోలు కు చెందిన వెంకట నారపరెడ్డి.. తన పొలానికి 1బి అడంగల్ పాస్ పుస్తకం మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు.

(2) ముదిగుబ్బ మండలానికి చెందిన రమాదేవి... తన రేషన్ కార్డులోని తప్పులను సరిచేసి నూతన రేషన్ కార్డు మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో మొత్తం 93 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు జేసి ఎండార్స్ చేయడం జరిగింది

## అనంతపురం నగరంలో జరుగుతున్న వరుస ఘటనలకు కారకులు వైసీపీ వారే



అనంతపురం, నవంబర్ 24 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా వైసిపి నాయకులు చేస్తున్న దాడులపై టిడిపి నాయకులు తీవ్రంగా స్పందించారు. వైసిపి నాయకులు ఇంకా జగన్ జమానాలోనే ఉన్నామనుకుంటున్నారని.. వారు ఒకసారి వాస్తవ పరిస్థితి గమనించాలి. నగరంలో ప్రతిరోజు ఎక్కడో ఒక చోట దాడులకు పాల్పడుతున్నారు. వీటిని కూటమి ప్రభుత్వం ఉ పేక్షించదు. వారం రోజుల క్రితం సాకే చంద్ర అనుచరుడు మహేష్ ఒక ఎస్టీ మహిళపై దారుణంగా దాడి చేశారన్నారు. మూడు రోజుల క్రితం మూడవ డివిజన్ లో వైసిపి నేత కృష్ణమూర్తి టిడిపి బూత్ కన్వీనర్ గోపాల్ పై దాడి చేశారు. ఆదివారం రోజు నగరంలోని సాయి నగర్ లో శ్రీనివాస ఆసుపత్రి పై మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనుచరుడు సత్యనారాయణ రెడ్డి దాడికి పాల్పడ్డారన్నారు. ఇక్కడ ఒక మహిళ అని కూడా చూడకుండా దాడి చేసి కోట్ల రూపాయల మేర ఆసుపత్రిలో నష్టం కలిగించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కూడా ఇలాంటి దాడులు చేస్తూ నగరంలో ప్రజలను భయబ్రాంతులకు గురి చేశారు. చేశారు. అనంతపురం నగరంలో ఎంత జరుగుతున్న పోలీస్ వ్యవస్థ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. వైసిపి నేతలు యదేచ్ఛగా అనంతపురం నగరంలో టిడిపి నాయకులు, ప్రజలపై దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. అనంతరం జిల్లా కేంద్రంలో జరుగుతున్న వీటిపై జిల్లా ఎస్పీ గారు స్పందించి అనంతపురం నగరంలో శాంతి భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు

## పంచాయతీ కన్వీనర్లు మరియు పంచాయతీ అనుబంధ విభాగం మహిళ యువజన, రైతు,విభాగం కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం

గుడిబండ, నవంబర్ 24 (అనంత ప్రభ)

పార్టీ ఆదేశాల మేరకు తేదీ 25 /11 /2025 మంగళవారం ఉదయం 10-00 గంటలకు మడకశిర పట్టణంలో పంచాయతీ కన్వీనర్లు మరియు పంచాయతీ అనుబంధ విభాగం మహిళ, యువజన, రైతు,విభాగం కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది .

ఈ శిక్షణ కార్యక్రమం నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప గారి ఆధ్వర్యంలో నిర్వహించబడును . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీమతి ఉషశ్రీ చరణ్ గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు గౌరవనీయులు రమేష్ కుమార్ రెడ్డి, గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ యాక్టివిటీ సెక్రటరీ గౌరవనీయులు వజ్ర భాస్కర్ రెడ్డి గారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జోనల్ ఇంచార్జ్ గౌరవనీయులు చల్ల మధు-సూదన్ రెడ్డి గారు, విచ్చేయుచున్నారు కావున గుడిబండ మండలంలోని అన్ని 16 పంచాయతీ పరిధిలో ఉన్న పంచాయతీ మరియు అనుబంధ విభాగం అధ్యక్షులు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరుతున్నాను.

## కగార్ ఆపరేషన్ వెంటనే ఆపాలని తాసిల్దార్ వారికి మెమొరాండం



శింగనమల, నవంబర్ 24 (అనంత ప్రభ)

సింగనమల మండలంలో తాసిల్దార్ వారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది కగార్ ఆపరేషన్ వెంటనే ఆపాలని బూటకపు ఎన్కౌంటర్లు ఆపాలని ఆదివాసులపై జరుగుతున్న దాడులు వెంటనే ఆపాలని క మీద జరుగుతున్న ఎన్కౌంటర్లను సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అపారమైన కనిజ సంపద గల చత్తీస్గడ్ జార□ండ్ కార్పొరేట్ కు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆదివాసులను చంపుతున్నది పై డిమాండ్స్ ని వెంటనే అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ వారికి ఇవ్వడం జరిగింది

సిపిఐ రామాంజనేయులు: అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు మండల కమిటీ ఎమ్మార్పీఎస్ చిన్నఆంజనేయులు సూర్య శ్రీరాములు రంగయ్య లక్ష్మీనారాయణ స్వర నాగప్ప ఆది వజ్రగిరి శంకర నాగమణి

## రైతు సేవ కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమం




కూడేరు, నవంబర్ 24 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కూడేరు మండల వ్యాప్తంగా రైతు సేవ కేంద్రాలలో సోమవారం రోజున మండల వ్యవసాయ అధికారి శుభకర్ వారి సిబ్బందితో రైతన్న- మీకోసం కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి శు భకర్ కూడేరు గ్రామం నందు రైతన్న మీకోసం కార్యక్రమం లో పాల్గొని పర్యవేక్షించడం జరిగింది.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిని ఘనంగా సత్కరించిన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు



అనంతపురం, నవంబర్ 24 (అనంత ప్రభ)

అనంతపురం నియోజకవర్గ 5వ క్లస్టర్ ఇంచార్జ్ గా చేపల హరి గారు నియమితులైన సందర్భంగా 5వ డివిజన్ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు పాల్గొన్నారు. తమకు క్లస్టర్, కో క్లస్టర్, కన్వీనర్, కో కన్వీనర్, యూనిట్, కో యూనిట్, బూత్ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనంతపురం అర్బన్ పరిధిలోని 13వ డివిజన్ లో సంతకాల సేకరణ సేకరణ ప్రతులను అనంతకు అందజేత



అనంతపురం, నవంబర్ 24 (అనంత ప్రభ)

ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ పరిధిలోని 13వ డివిజన్ లో చేపట్టిన సంతకాల సేకరణ ప్రతులను వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి అందజేసిన డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య , వార్డ్ వై-స్సార్సీపీ నాయకులు బండి శ్రీకాంత్., కార్యక్రమం లో కార్పొరేటర్ ముంతాజ్ , మహిళా విభాగం పార్వతి పాల్గొన్నారు. డివిజన్ నందు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన 13వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ నాయకులకు , న్ యూత్ కు ధన్యవాదములు తెలిపారు డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య.

## వైకాపా ప్రభుత్వంలో నష్టపోయాం.. న్యాయం చేయండి

పుట్టపర్తి, నవంబర్ 24 (అనంత ప్రభ)

వైకాపా ప్రభుత్వంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రోద్బలంతో పోలీసులు తమపై అక్రమ కేసులు బనాయించారని.. వాటిని విచారించి ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని ముదిగుబ్బ మండలం మలకవేములకు చెందిన డి.లోకేశ్ మంత్రి నారా లోకేశ్‌కు విన్నవించారు. శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి వచ్చిన లోకేశ్ ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో వచ్చిన వారి నుంచి అర్జీలు స్వీకరించారు. చెన్నేకొత్తపల్లి గ్రామంలో తాను కొనుగోలు చేసిన రెండున్నర సెంట్ల స్థలాన్ని గత వైకాపా ప్రభుత్వంలో హనుమంతరెడ్డి అనే వ్యక్తి ఆక్రమించాడని, విచారించి న్యాయం చేయాలని ముదిగుబ్బ మండలం మాకర్లకుంటపల్లికి చెందిన టి.నాగభూషణం విన్నవించారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తనకు సాయం చేయాలని బుక్కపట్నంకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు రామాంజనేయులు కోరారు. ఎంఏ బీఈడీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని పుట్టపర్తికి చెందిన జయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. వినతులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి అర్జీదారులకు హామీ ఇచ్చారు

AP 4PG 25 11 2025 TUESDAY qxp_Layout 1 24-11-2025 09:13 PM Page 3









## అధిక రక్తపోటును అదుపులో ఉంచాలా? పాలలో ఇది కలుపుకొని తాగండి



ప్రపంచంలో అధిక శాతం మంది హైపర్ టెన్షన్ లేదా హైబీపీతో బాధపడుతున్నట్లు అంచనా. చాలామందిలో హై బీపీ తీవ్ర స్థాయికి చేరుకునే వరకు పట్టించుకోరు. ఆ తర్వాత వైద్యుడు వద్దకు పరుగులు తీస్తారు. తలనొప్పి, జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు వంటివి బీపీ పెరిగితే కనిపించే లక్షణాలు. ఒకప్పుడు వయసు పెరిగాక మాత్రమే హైబీపీ వచ్చేది. ఇప్పుడు 18 ఏళ్ల వయసు నుంచి కూడా హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీ ఉంటున్నట్టు వైద్యుల అంచనా.

ఇది ఎందుకు వస్తుందో కచ్చితంగా చెప్పలేము. వంశపారంపర్యంగా కూడా హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం తగ్గించేసింది యువత. ప్రాసెస్డ్ ఫుడ్, పిజ్జాలు, బర్గర్లు, నిల్వచేసిన మాంసం, కూల్ డ్రింకులు, ఫ్రిజ్ లో ఎక్కువ కాలం నిల్వ చేసిన పదార్థాలు తినడం వల్ల కూడా హైబీపీ వస్తున్నట్లు అంచనా. ఉప్పు అధికంగా వాడడం వల్ల హై బీపీ త్వరగా వచ్చేస్తుంది. టెన్షన్ కూడా హైబీపీ వచ్చే అవకాశాన్ని పెంచుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఎక్కువగా తిరిగేవారు ఈ టెన్షన్ బారిన పడుతున్నారు.

ఆయుర్వేదం ప్రకారం అధిక రక్తపోటు వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలలో అసమతుల్యత వల్ల వస్తుంది. శరీరంలో టాక్సిన్స్ చేరడం, చెడు జీవనశైలి, వ్యాయామం లేకుండా నిశ్చలంగా ఉండడం, జీవక్రియ సరిగా జరగకపోవడం వంటివి కూడా అధిక రక్తపోటుకు కారణాలు. అయితే ఆయుర్వేదంలో అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచే ఒక అద్భుత ఔషధం ఉంది.

ఇదొక్కటి చాలు

హైబీపీ బారిన పడినవారు దాన్ని అదుపులో ఉంచాలనుకుంటే ఆయుర్వేదం చిట్కాను సూచిస్తోంది. ప్రతిరోజు ఉదయం పాలలో రెండు మూడు గ్రాముల అర్జున బెరడు పొడిని కలుపుకొని తాగాలి. ఇది రక్తపోటును తగ్గించడమే కాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన ఔషధం.

దీన్ని ఎలా చేయాలంటే

ఈ పానీయాన్ని ఇంట్లో సులభంగా చేసుకోవచ్చు. ముందుగానే అర్జున చెట్టు బెరడు పొడిని కొని ఇంట్లో పెట్టుకోవాలి. ఒక కప్పు పాలను మరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈ పొడిని వేయాలి. ఇలా రోజుకు రెండుసార్లు ఈ పాలను తాగడం వల్ల మార్పు మీకే కనిపిస్తుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. అలాగే తాజా ఆకుకూరలు, కూరగాయలు తింటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీని వల్ల రక్తపోటు పెరగదు. అర్జున చెట్టు ఎక్కడైనా కనిపిస్తే దాని బెరడు ఒలిచి ఎండబెట్టుకుని పొడి చేసి దాచుకోండి.

## భోజనం తర్వాత ఇలా చేయాలంటున్న ఆయుర్వేదం - శతపల్లి అంటే?

చురుగ్గా ఉండేందుకు కేవలం తినే భోజనం మాత్రమే కాదు, తిన్న తర్వాత చేసే పనుల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆయుర్వేదం చెబుతోంది. మనదేశానికి చెందిన పురాతనమైన శతపల్లి అనే ఒక కాన్సెప్ట్ ఉంది. దీని ప్రకారం భోంచేశాక షికారుకు వెళ్లమని చెబుతున్నారు. అలాగే భోజనం తర్వాత 100 అడుగులు నడవాలనే సూచన కూడా ఉంది. దీనిని షట్పావళి అంటారు. నితికా కోహ్లీ అనే ఆయుర్వేద డాక్టర్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దీనిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.



పూర్వకాలం నుంచి జీర్ణక్రియకు తోడ్పడే మంచి అలవాటుగా షట్పావళి రుజువైంది. భోజనం చేసిన తర్వాత 100 అడుగుల దూరం నడవడం జీర్ణవ్యవస్థకు చక్కని అలవాటుగా పరిణమిస్తుందని నితికా కోహ్లీ అంటున్నారు. వాకింగ్ లేదా జాగింగ్ శరీరాన్ని ఫిట్ గా ఉంచే మంచి వ్యాయామంగా నిపుణులు చెబుతున్నారు. కేవలం ఫిట్ గా ఉండడం బరువు అదుపులో పెట్టుకోవడం మాత్రమే కాదు ఇది జీర్ణవ్యవస్థను కూడా క్రమశిక్షణలో ఉంచుతుంది. భోజనం తర్వాత వంద అడుగులు నడవడం వల్ల కలిగే లాభాల గురించి మరో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ శ్రీవాస్తవ వివరించారు

జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.

భోజనం తర్వాత నడిస్తే ఎక్కువ కాలరీలను బర్న్ చెయ్యడం సాధ్యమవుతుంది.

రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

ట్రైగ్లిజరాయిడ్ల నియంత్రణకు తోడ్పడుతుంది.

తీసుకున్న ఆహారంలోని పోషకాలు కూడా త్వరగా శరీరానికి అందుతాయి.

డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు భోజనం తర్వాత చిన్నగా నడిస్తే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉన్నట్టు స్పోర్ట్స్ మెడిసిన్ అనే జర్నల్ లో పేర్కొన్నారు. ఆయుర్వేదంలో సూచించిన ఈ పురాతన చిట్కా శట్పావళి చాలా ప్రయోజనకర ప్రక్రియ. భోజనం తర్వాత నిద్రపోయే అలవాటు ఉంటుంది చాలా మందిలో. అది శరీరంలో కఫం, కొవ్వు పెరగడానికి కారణం అవుతుంది. అంతేకాదు జీర్ణక్రియ కూడా నెమ్మదిస్తుంది. భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగడం కూడా జర్ణక్రియ నెమ్మదించడానికి కారణం కావచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అంతేకాదు ఈ అలవాటు బరువు పెరగడానికి కూడా కారణం అవుతుందట. భోజన సమయంలో లేదా భోజనం తర్వాత వెంటనే నీళ్లు తాగకూడదు. రెండు భోజనాల విరామ సమయంలోనే నీళ్లు తాగడం మంచిదనేది నిపుణుల సూచన.

## శెనగపిండి కోవా, చూస్తేనే నోరూరిపోతుంది

శెనగపిండి అనగానే అందరికీ గుర్తొచ్చేవి పకోడీలే, బజ్జీలే. కానీ వీటితో తీయటి కోవాలు కూడా తయారు చేయచ్చు. కోవాల పేరు చెబితేనే నోరూరిపోతుంది చాలా మందికి. పాలను విరగ్గొట్టి చేసే కోవాలే అధికంగా తింటూ ఉంటారు. ఈసారి శెనగపిండితో వండి చూడండి, చాలా టేస్టీగా ఉంటాయి. ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ తినాలపిస్తుంది. నోరూరిపోవడం ఖాయం.



కావాల్సిన పదార్థాలు

శెనగపిండి - ఒక కప్పు

పాల పొడి - పావు కప్పు

నెయ్యి - అర కప్పు

కొబ్బరి తురుము - అర కప్పు

పంచదార పొడి - ముప్పావు కప్పు

పాలు - ఒక కప్పు

తయారీ ఇలా

1. ముందుగా స్టవ్ మీద కళాయి పెట్టి అర స్పూను నెయ్యి వేయాలి. అందులో శెనగపిండి వేసి వేయించాలి.
2. అవి కొంచెం రంగు మారాక మరికొంచెం నెయ్యి వేసి కలపాలి. రెండు మూడు నిమిషాలు వేయించాలి.
3. అందులో పాల పొడి, కొబ్బరి తురుము వేసి వేయించాలి.
4. అన్నింటినీ బాగా కలిసేలా గరిటెతో కలపాలి.
5. రెండు నిమిషాలు తరువాత పాలు వేసి బాగా కలపాలి.
6. రెండు మూడు నిమిషాలు వేయిస్తే కళాయి అడుగు నుంచి మిశ్రమం వదిలి అంతా కలిపి ఓ ముద్దలా మారుతుంది.
7. ఇప్పుడు పంచదార పొడి వేసి కలపాలి.
8. పంచదార కరిగి ఆ మిశ్రమంలో కలుస్తుంది. రెండు మూడు స్పూన్ల నెయ్యి కూడా వేసి కలపాలి.
9. మిశ్రమం దగ్గరగా కోవాలా అయ్యే వరకు ఉంచి మంటను కట్టేయాలి.
10. మిశ్రమం కాస్త చల్లారాక చేతికి నెయ్యి రాసుకుని కోవాలా ఒత్తుకోవాలి.
11. మీకు కావాలనుకుంటే నట్స్ ను కూడా కలుపుకోవచ్చు. కోవాపై ఒక బాదం పప్పునో, జీడిపప్పునో పెట్టుకోవచ్చు.

శెనగపిండి ఉపయోగాలు...

శెనగపిండితో చేసే వంటకాలు అధికంగా పకోడీలు, బజ్జీలు, మోతిచూర్, బేసన్ లడ్డూలే. కానీ కోవా కూడా చేయొచ్చని తెలుసా? ఇది చాలా టేస్టుగా ఉంటుంది. శెనగపిండి మితంగా తింటే చాలా మంచిది కూడా. ఒక శెనగపిండి ద్వారా 356 కేలరీల శక్తి అందుతుంది. ప్రొటీన్లు, కార్బోహేడ్రేట్లు, విటమిన్ బి6, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ కూడా అందుతుంది. అన్నట్టు ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. కాబట్టి గోధుమల కన్నా మంచిదనే చెప్పుకోవాలి. దీని గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువ. కాబట్టి డయాబెటిక్ రోగులకు కూడా మేలే జరుగుతుంది. ఇందులో ఉండే పీచు పదార్థాలు గుండెకు ఎంతో మేలు చేస్తుంది. శెనగపిండితో చేసిన వంటకాలు తినడం వల్ల బరువు కూడా పెరగరు. అలెర్జీలు కూడా రావు. ఏవైనా అలెర్జీలు ఉన్న వారు శెనగపిండి తో చేసే వంటకాలు తినడం వల్ల వారికి ఆ లక్షణాలు తగ్గుతాయి. రక్తహీనత ఉన్న వారికి శెనగపిండి మంచి ఎంపిక. ఇది రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. రక్తపోటును నివారిస్తుంది. ఇది ఎదిగే పిల్లలకు చాలా అవసరం. దీనిలో గ్రోత్ హార్మోన్లు అధికం.

## టేస్టీ టమాటో పులావ్, పిల్లలకు బెస్ట్ ఫుడ్

టమోటాలతో సింపుల్ గా చేసే వంటకాలలో టమోటా పులావ్ ఒకటి. దీని రుచి అదిరిపోతుంది. పిల్లలకు ఇది బెస్ట్ ఫుడ్ అని చెప్పుకోవచ్చు. లంచ్ బాక్సుకు ఇది మంచి రెసిపీ. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ మంచి ఫుడ్ ఇది. వండడం కూడా చాలా సులువు. అరగంటలో ఇది రెడీ అయిపోతుంది. దీన్ని తింటే ఫుల్ మీల్స్ తిన్నట్టే ఉంటుంది. అది కూడా వేడివేడిగా తింటే ఆ రుచే వేరు

కావాల్సిన పదార్థాలు, బాస్మతి బియ్యం - రెండు కప్పులు

టమోటా ముక్కలు - ఒక కప్పు,ఉల్లిపాయ - ఒకటి

నెయ్యి - రెండు స్పూనులు, కారం - ఒక స్పూను

పసుపు - అర స్పూను, ఉప్పు - రుచికి సరిపడా

కొత్తిమీర తరుగు - నాలుగు స్పూన్లు, నూనె - నాలుగు స్పూన్లు

కరివేపాకులు - గుప్పెడు, జీడిపప్పులు - ఎనిమిది

అల్లం తరుగు - ఒక స్పూను, వెల్లుల్లి తరుగు - ఒక స్పూను

పచ్చిమిర్చి - రెండు, గరం మసాలా - ఒక స్పూను

తయారీ ఇలా

1. బియ్యం బాగా కడిగి పొడిగా వచ్చేలా అన్నం వండి పక్కన పెట్టుకోవాలి. కాస్త నూనె వేసి వండితే అన్నం పొడిగా వస్తుంది.

2. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. ఉల్లిపాయ తరుగు, పచ్చిమిర్చి, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి.

3. టమాటో ముక్కలు వేసి కలపాలి. మూత పెడితే టమాటోలు బాగా మగ్గుతాయి.

4. పసుపు, ఉప్పు, కారం వేసి బాగా కలపాలి. అన్ని ఉడికాక గరం మసాలా పొడి వేయాలి.

5. అందులో ఒక స్పూను నెయ్యి కూడా వేస్తే మంచి టేస్టు వేస్తుంది.

6. అందులో వేయించిన జీడిపప్పులు, కొత్తిమీర తరుగు కూడా వేసి కలపాలి.

7. ఇప్పుడు ఉప్పు కూడా వేసి బాగా కలపాలి.

8. స్టవ్ కట్టేసి అందులో ఉడికిన అన్నాన్ని వేసి కలపాలి. కలిపేటప్పుడు ముద్దయ్యేలా కాకుండా పొడిపొడిగా కలపాలి.


9. అంతే టమోటా పులావ్ రెడీ అయినట్టే.

టమోటా ప్రయోజనాలు...

1. టమోటాలు చర్మం, జుట్టుకు ఎంతో మంచివి. ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది.
2. మధుమేహులు టమోటాలను తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. ఇందులో ఉండే క్రోమియం ఉండడం వల్ల చక్కెర స్థాయిలు తగ్గుతాయి.
3. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తుంది.
4. ఇందులో ఉండే లైకోపీన్ ప్రొస్టేట్, పొట్ట, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటివి రాకుండా అడ్డుకుంటుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను ఇది అడ్డుకుంటుంది.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com